క్లుప్తంగా

మమ అనిపించారు..



ఇసుకతో గుంతలు పూడ్చుతున్న దృశ్యం

భద్రాచలంఅర్బన్: భద్రాచలం పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లో వాహనాల రాకపోకల వల్ల గుంతలు ఏర్పడ్డాయి. వాహనదారులు ప్రమాదాల బారిన పడ్డా పట్టించుకోని ప్రజా ప్రతినిధులు.. ఆదివారం బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కేటీఆర్ వస్తున్నందున ఆయా గుంతలను ఇసుకతో పూడ్చి తాత్కాలికంగా మమ అనిపించారు. కానీ పూర్తిస్థాయి మరమ్మతులు చేయిల్సిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అంబేద్కర్ సెంటర్ లో ఏర్పడిని గుంతలను పూడ్చాలను కోరుతున్నారు.

ఏం చేశారో చెప్పకుండా విమర్శలా?

భద్రాచలంటౌన్: మంత్రి కేటీఆర్ భద్రాద్రి ప్రజల మనస్సును గెలవలేదని, భద్రాద్రి రామయ్య దేవస్థానం తలుపులు తాకలేదని మాజీ ఎమ్మెల్సీ బలసాని లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే పొదెం వీరయ్య నివాసంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భద్రాద్రి అభివృద్ధిపై స్థానిక ఎమ్మెల్యేను విమర్శించడం కాదు.. పదేళ్ల అధికారంలో ఉన్న మీరు ఏం చేశారో ఇక్కడి ప్రజలకు చెప్పాలి అని అన్నారు. భద్రాచలం మనుగడను క్షీణించజేసే మూడు పంచాయతీల జీఓను స్థానిక ఎమ్మెల్యే వ్యతిరేకిస్తే.. అసెంబ్లీ సాక్షిగా జీఓను ఆమోదింప చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. సమావేశంలో బుడగం శ్రీనివాస్, సరెళ్ళ నరేష్, రవికుమార్, శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వరరావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల వనసమారాధన

చంద్రుగొండ: మండలంలోని ఆర్యవైశ్యులు ఆదివారం వనసమారాధన నిర్వహించారు. సీతాయిగూడెం సమీపంలోని ఓ మామిడి తోటలో కార్తీకమాసోత్సవాన్ని పురస్కరించుకుని సమారాధన చేశారు. తొలుత ఆలయాల్లో పూజలు చేశారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం మండల అధ్యక్షుడు పసుమర్తి శేషగిరిరావు, నాయకులు చీదళ్ళ పవన్ బాబు, సంకా శంకర్, కృపాకర్ పాల్గొన్నారు.

బహుమతి ప్రదానోత్సవం

ములకలపల్లి: మండలకేంద్రంలోని సరస్వతి శిశుమందిర్ ఆవాస విద్యాలయంలో నిర్వహించిన భగవద్గీత కంఠస్థ పోటీల విజేతలకు బహుమతి ప్రదానోత్సవం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న విశ్వహిందూ పరిషత్ తెలంగాణా రాష్ట్ర మందిర అర్చక పురోహిత్ సహప్రముఖ్ ఓరుగంటి సురేశ్‌కుమార్ పాల్గొని భగవద్గీత విశిష్టత వివరించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ పాల్వంచ, కిన్నెరసాని అధ్యక్షుడు రాయల కేథారేశ్వరరావు, కార్యదర్శి రేపాక ప్రసాదరావు, వీహెచ్‌పీ ఖమ్మం విభాగ్ సంఘటన కార్యదర్శి గడదేశి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు చిలుకూరి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి గంగాధర సీత, దుర్గావాహిని, జిల్లా శక్తిసాధన ప్రముఖ్ చిక్కాల నాగజ్యోతి, బూర్గంపాడు ప్రఖండ సంఘటన కార్యదర్శి చిక్కా కాల్యాణి, ములకలపల్లి అధ్యక్షులు కారంపూడి సత్యనారాయణరాజు, కార్యదర్శి గొడ్ల రాజయ్య, సహకార్యదర్శి కీసరి వీరభద్రం, శిశుమందిర్ ప్రధానాచార్యులు జగన్ తదితరులు పాల్గొన్నారు.

చేరువ కానున్న ఛత్తీస్‌గఢ్

- చింతవాగుపై కొనసాగుతున్న వంతెన నిర్మాణం
- పూర్తయితే దగ్గరగా బీజాపూర్
- చర్లతో మరింత బలపడనున్న సంబంధాలు

చర్లరూరల్: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని ప్రముఖ పట్టణాలు చర్ల మండల కేంద్రానికి మరింత చేరువ కానున్నాయి. చర్ల మండల కేంద్రానికి ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చర్ల నుంచి ఎన్నో సంవత్సరాలుగా రాకపోకలు కొనసాగుతున్నాయి. ఛత్తీస్‌గఢ్ అనేక సమీప గ్రామాల ప్రజలు కిరాణా సరుకులతో పాటు ఏ సామాన్లు కావాలన్నా ప్రతీ ఆదివారం చర్లలో జరిగే వారపు సంతకు వస్తుంటారు. మరోవైపు చర్ల మండలం పూర్తి వ్యవసాయ ప్రాంతం కావడంతో.. అధికంగా మిర్చిని పండిస్తారు. ఈ చేలలో పని చేయడానికి ప్రతీఏటా ఆదివాసీ గ్రామాల నుంచి వస్తుంటారు. దీనికితోడు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో బంధువులు, స్నేహితులతో చర్ల ప్రజలకు సత్సంబంధాలు ఉన్నాయి. వీరు నిత్యం చర్ల-ఛత్తీస్‌గఢ్‌కు మధ్య ప్రయాణాలు కొనసాగిస్తుంటారు.

ఈ ప్రయాణాలు సాగించడానికి బీజాపూర్‌లోని చర్ల ఏరియానికి సమీపాన ఉన్న కొన్ని ప్రాంతాల వారు చర్ల నుంచి తాలిపేరు ప్రాజెక్టు నుంచి తిప్పాపురం మీదుగా ఒకదారి.. పాతచర్ల నుంచి పూసుగుప్ప మీదుగా మరోదారి ఉంది. ఈ దారులనే దాదాపుగా ఎంచుకుంటారు. కానీ బీజాపూర్, దాని చుట్టుపక్కల వాసులు మాత్రం ఇంతదూరం ప్రయాణించడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎందుకంటే పైన పేర్కొన్న ఆ రెండు దారులు వీరికి అనుకూలంగా ఉండవు. పైగా నక్సల్స్ ప్రభావిత దారులు అవి. ఈ నేపథ్యంలో బీజాపూర్, దాని చుట్టుపక్కల గ్రామాల వారు వెంకటాపురం, వాజేడు, భూపాలపట్నం, మద్దేడు మీదుగా సుమారు 250 కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉంటుంది. పైగా వరదల సమయంలో గోదారి పొంగి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది.

ఇలా ఏన్నో ఏళ్లుగా వ్యయప్రయాసలకు లోనవుతున్న చర్ల-బీజాపూర్ ప్రయాణికులకు పామేడు వద్ద నిర్మిస్తున్న చింతవాగు వంతెన నిర్మాణం చేదుడుగా నిలవనుంది. ఈ వంతెన పూర్తయితే బీజాపూర్ ప్రయాణం మరింత సులువుకానుంది. ప్రస్తుతం ప్రయాణిస్తున్న సుమారు 150 కిలో మీటర్లు తగ్గనుంది. సుమారు 100 కిలో మీటర్ల దూరంలోనే బీజాపూర్‌ను చేరుకోవచ్చు. చింతవాగు వంతెన వల్ల పామేడు నుంచి బాసగూడ నుండి ఆవుపల్లి, బీజాపూర్ మీదుగా గీదం,జగదల్‌పూర్ వరకు ప్రయాణం సాగించడం ద్వారా దగ్గర కానుంది. అంతేకాకుండా మరో మార్గంలో అనేక పట్టణాలు చేరువకానున్నాయి. ఎన్నో ఏళ్ళుగా కొనసాగుతున్న ఛత్తీస్‌గఢ్, చర్ల ప్రాంతాల సంబంధాలు మరింత పెరగనున్నాయి. అంతేకాకుండా రవాణా సౌకర్యం మెరుగుపడి చర్ల మండల అభివృద్ధి చెందే అవకాశం లేకపోలేదు.



ఛత్తీస్‌గఢ్ పామేడు వద్ద చింతవాగుపై నిర్మాణంలో ఉన్న వంతెన

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

చర్ల: మండలంలో బీజేపీ పార్టీకి చెందిన 25 కుటుంబాల వారు ఆదివారం ఆ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీరందరికీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ అభ్యర్థి పొదెం వీరయ్య పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బీజేపీ పార్టీ జిల్లా కార్యదర్గ సభ్యులు సంతపురి సురేష్‌కుమార్, మండల కార్యదర్శి ఎస్‌డీ మున్నా, మండల ఉపాధ్యక్షురాలు సోడి జానకి, 74వ బూత్ అధ్యక్షులు సోడి ప్రేమ్‌కుమార్ తదతరులు ఉన్నారు. ఈ కార్యక్రమం టీపీసీసీ సభ్యుడు నల్లపు దుర్గాప్రసాదరావు, డీసీఎంఎల్ డైరెక్టర్ పరుచూరి రవికుమార్, జెడ్పీటీసీ సభ్యురాలు ఇర్పా శాంత, పార్టీ మండల అధ్యక్షులు విజయ భాస్కర్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దమ్మపేట: మండల కేంద్రంలో వివిధ పార్టీలకు చెందిన పలు కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం రాత్రి దమ్మపేట గ్రామంలోని బంజార కాలనీకు చెందిన పలువురు మహిళలు, పురుషులు, యువత కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మండల కాంగ్రెస్ నాయకులు, వీరికి పార్టీ కండువాలు కప్పి, సాదరంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు రావు గంగాధరరావు, చిన్నశెట్టి యుగంధర్, అత్తులూరి వెంకటరామారావు, పానుగంటి సత్యం, కెవి సత్యనారాయణ, గోపిశాస్త్రి, రాంబాబు, పెదబాబు పాల్గొన్నారు.

కార్పొరేషన్ ఏర్పాటు హామీపై హర్షం



మాట్లాడుతున్న మున్నూరు కాపు సంఘం నాయకులు

మణుగూరుటౌన్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర మున్నూరు కాపు స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుకు హామీనివ్వడం పట్ల పినపాక నియోజకవర్గ మున్నూరు కాపు సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక కార్యాలయం వద్ద వారు మాట్లాడుతూ.. మున్నూరు కాపు స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అనేక సంవత్సరాలుగా అధికారంలో ఉన్న ప్రభుత్వాలను కోరుతున్నా పట్టించుకోకపోవడంతో పాటు ఆ దిశగా చర్యలు తీసుకోలేదని అన్నారు. ఈ సారి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మున్నూరు కాపు స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయనున్నట్లు హామీనిచ్చిందన్నారు. అంతేకాకుండా మున్నూరు కాపు యువ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేందుకు సబ్సిడీ రుణాలు పంపిణీ చేస్తామని కాంగ్రెస్ మెనిఫెస్టోలో చేర్చడంతో పాటు అధికారం చేపట్టిన వెంటనే అమలు చేస్తామని చెప్పడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు గాండ్ల సురేశ్, బొడ్డు ఏసుబాబు, వారాల వేణు, దాచేపల్లి శీరను, కుర్రి చలపతి, పులిశెట్టి బాబు, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

బీఆర్‌ఎస్ పాలనలో చేసిందేమీ లేదు..



ప్రచార సభలో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు, పక్కన నాయకులు

మణుగూరుటౌన్: బీఆర్‌ఎస్ పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదని, బంగారు తెలంగాణ చేస్తామని బాధల తెలంగాణాగా మార్చి దుర్బర పరిస్థితికి తీసుకొచ్చారని సీపీఐ బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని కొత్తకొండాపురం, కమలాపురం గ్రామాల బీఆర్‌ఎస్ పార్టీ నుంచి 150 కుటుంబాలకు కాంగ్రెస్‌లోకి చేరగా వారికి కండువా కప్పి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూంలు కూడా పూర్తి చేయలేకపోయిన రేగా కాంతారావు.. అభివృద్ధి కోసం బీఆర్‌ఎస్‌లో చేరా అని చెప్పడం విడ్డూరం అన్నారు. దళిత ముఖ్యమంత్రి, రేషన్‌కార్డులు, సరైన సమయానికి జీతాలు, నిరుద్యోగులకు ఉద్యోగాలు కూడా ఇవ్వలేని ప్రభుత్వం అభివృద్ధి ఏం చేసిందో ప్రజలకు వివరించాలన్నారు. అలాంటి పార్టీకి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. అదేవిధంగా పినపాక మండల మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు, బీఆర్‌ఎస్ మాజీ మండల అధ్యక్షుడు బొడ్డు ఏసుబాబు, మణుగూరు మండల బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు ముత్తం శెట్టి వెంకటేశ్వరరావులు పార్టీలో చేరగా, కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం పీవీకాలనీలోని సెయింట్ పాల్ చర్చిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీ కేవీరావు, దొబ్బల వెంకటప్పయ్య, పగిడేరు సర్పంచ్ తాటి సరిత, తాటి భిక్షం, పినపాక మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం, మణుగూరు మండల కాంగ్రెస్, మున్నూరు కాపు సంఘం నాయకులు గాండ్ల సురేశ్, వలసాల వెంకటరామారావు, తూఫుడి శ్రీను, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు బషీర్ మహ్మద్, వారాల వేణు, కొత్త కొండాపురం, కమలాపురం మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శిఖర ప్రతిష్ఠలో ఎమ్మెల్యే

అశ్వారావుపేట: అశ్వారావుపేటలో నిర్మాణదశలోని ముత్యాలమ్మ తల్లి ఆలయ శిఖర ప్రతిష్ఠా కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆదివారం హాజరయ్యారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులున్నారు.

ఇందిరా గాంధీకి నివాళి

అశ్వాపురం: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, మొండికుంట గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోమాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆదివారం ఘనంగా నివాళులర్పించారు. ఇందిరాగాంధీ చిత్రపటానికి ప్రజాప్రతినిధులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ ముత్తినేని సుజాత, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఎస్‌కే.ఖదీర్, ఎంపీటీసీ కమటం నరేష్, సర్పంచ్ బట్టా సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య, సీనియర్ నాయకుడు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

అయ్యప్పల పాదయాత్ర

భద్రాచలంటౌన్: భద్రాచలంలోని హరిహర అయ్యప్ప క్షేత్రం నుంచి నరసాపురం గ్రామంలోని శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రానికి మహా పాదయాత్రను అయ్యప్పలు ఆదివారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా గురుస్వాములు మాట్లాడుతూ.. అయ్యప్ప స్వాముల పాదయాత్ర ద్వారా హిందూ ధర్మాన్ని పరిరక్షించడంతో పాటు హిందూ ధర్మ ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్ర 15 కిలో మీటర్లు సాగగా సుమారు వంద మంది స్వాములు పాల్గొన్నారు. కార్యక్రమంలో గురుస్వాములు రెల్లి తాతారావు, జెట్టి తులసి కృష్ణ, నెర్రబోయిన రమేష్, దేగల వీరభద్రం, మెటికోటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు పరామర్శ

అశ్వాపురం: మండల పరిధిలోని ఆనందాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఏనుగుల సత్యనారాయణ తల్లి మంగమ్మ ఇటీవల మృతి చెందగా ఆదివారం దశదిన కర్మ కార్యక్రమం నిర్వహించారు. బీఆర్‌ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు మంగమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాజీ సర్పంచ్ కుటుంబసభ్యులను పరామర్శించారు. పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, వైస్ ఎంపీపీ వీరభద్రం, సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, నాయకులు జాలె రామకృష్ణారెడ్డి, దైదా నారాయణరెడ్డి, గజ్జల లక్ష్మారెడ్డి, సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి, మొగిళ్ల వీరారెడ్డి, టేకుల సురేష్‌రెడ్డి, గణేష్ పాల్గొన్నారు.

ఊరూరా ఎన్నికల ప్రచారం

చంద్రుగొండ: అశ్వారావుపేట సీపీఎం అభ్యర్థి పిట్టల అర్జున్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆ పార్టీ నాయకులు ఆదివారం మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కొండపల్లి శ్రీధర్, పెద్దిని వేణు, ఐలూరి రామిరెడ్డి, విప్పర్ల వెంకటేశ్వర్లు, రాయి రాజా, ఆర్ వెంకటాచారి, దాసరి సీతారాములు, కాంతారావు, రమేష్ పాల్గొన్నారు.

అశ్వాపురం: భారతీయ జనతా పార్టీ పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పొడియం బాలరాజు గెలుపును కాంక్షిస్తూ ఆ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం మండల పరిధిలోని జగ్గారం, అణుశక్తినగర్, కుమ్మరిగూడెం, ఊకేవారిగూడెం, కుమ్మరిగూడెం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు, ఐకార్ మెంబర్ ముస్కు శ్రీనివాసరెడ్డి, మండల అధ్యక్షుడు తాటిపాముల అయిలయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫాసిస్టు వ్యతిరేక శక్తులను గెలిపించండి

గుండాల: మతోన్మాద పార్టీ బీజేపీ, టీఆర్‌ఎస్, ఎంఐఎం పార్టీలను ఓడించాలని ప్రజాపంథా గుండాల మండల కార్యదర్శి కొమరం శాంతయ్య, పార్టీ జిల్లా నాయకులు ఈసం శంకర్, వాంకుడోత్ అజయ్ పిలుపునిచ్చారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. అశ్వారావుపేట, సత్తుపల్లిలో పోటీలో ఉన్న తమ అభ్యర్థులను గెలిపించాల్సిందిగా కోరారు. సమావేశంలో పార్టీ నాయకులు యనగంటి గణేష్, కోడూరి జగన్, తెల్లం రాజు, సనప కుమార్, పూనెం మంగయ్య, కుంజ రమేష్, మోకాల పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

హోరెత్తిన వారపు సంత..

చర్ల: ఎన్నికల ప్రచారాలతో చర్లలో ఆదివారం జరిగిన వారపు సంత హోరెత్తింది. వివిధ రాజకీయ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు సంతలో వ్యాపాలరులు, ప్రజలను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఒక పక్క ప్రచార రథాల హోరు, మరోపక్క అభ్యర్థులు, నాయకులు నినాదాలతో చర్ల సంత హోరెత్తింది. సీపీఎం పార్టీ అభ్యర్థి కారం పుల్లయ్య, కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్యలు వారి వారి పార్టీల నాయకులతో కలిసి చర్లలో ఎన్నికల ప్రచారాలను నిర్వహించారు. కాగా, బీఎస్పీ, బీఆర్‌ఎస్ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు రవ్వా భద్రమ్మ, ఉబ్బా సీతారాములు, నక్కా సాయిబాబులకు చెందిన ప్రచార రథాలతో ఎన్నికల ప్రచారాలను నిర్వహించారు.

కేటీఆర్ పర్యటన నేపథ్యంలో నిరసన



నిరసన తెలియజేస్తున్న కాంగ్రెస్, టీడీపీ నాయకులు

భద్రాచలంఅర్బన్: భద్రాచలంలో కేటీఆర్ రోడ్ షో సందర్భంగా భద్రాచలం కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీ నాయకులు బహిరంగ లేఖ రాసి పట్టణంలోని ఐటీడీఏ రోడ్డులో గల కళాశాల గ్రౌండ్‌లో నిరసన వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు పది సంవత్సరాలు కావస్తున్నా ఇంత వరకు చేసిన అభివృద్ధి ఏంటని ప్రశ్నించారు. 2016లో భద్రాచలం వచ్చిన సీఎం కేసీఆర్ రామాలయ అభివృద్ధికి కేటాయించిన రూ.100కోట్లు ఇచ్చినా ఇంత వరకు ఆ హామీ అమలు కాలేదన్నారు. అలాగే 2022 వరదల సమయంలో సీఎం కేసీఆర్ భద్రాచలం వచ్చి ప్రతి ఏటా వచ్చే గోదావరి వరదల నుంచి భద్రాచలం పట్టణాన్ని, పంట పొలాలు, కాలనీలు ముంపునకు గురికాకుండా కరకట్ట నిర్మాణానికి రూ. వెయ్యి కోట్ల నిధులు మంజూరు చేస్తామన్న హామీ ఇంత వరకు నెరవేరలేదన్నారు. తక్షణమే నిధులు మంజూరు చేసి కరకట్ట నిర్మాణాన్ని తెలంగాణ బార్డర్(కూనవరం రోడ్) వరకు నిర్మాణం చేపట్టి శాశ్వతంగా చేపట్టి భద్రాచలం పట్టణం ముంపునకు గురికాకుండా చూడాలన్నారు. అలాగే ముక్కోటి ఏకాదశి, శ్రీరామనవమి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాలన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రకటించిన పథకాలు అమలు పరిచే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

ఆ యాభై ఎవరిస్తారు..?

భద్రాచలం: భద్రాచలంలో ఆదివారం కేటీఆర్ పర్యటనకు స్థానిక నాయకులు జనాన్ని సమీకరించడంలో వివాదం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. కేటీఆర్ రోడ్‌షోకు భారీగా ప్రజలను తరలించేందుకు నాయకులు సన్నాహాలు చేశారు. ఇందులో భాగంగా కాలనీలకు ఇన్‌చార్జ్‌లను నియమించి మనిషికి రూ.300లు ఇచ్చేందుకు ఒప్పుకున్నట్లు సమాచారం. అయితే రెండు గంటలు మాత్రమే పర్యటన ఉందని, కావున మనిషికి రూ.250 మాత్రమే ఇస్తామని పార్టీ పెద్దలు చెప్పారు. దీనిని కాలనీ ఇన్‌చార్జ్‌లు కాలనీ వాసులకు తెలపడంతో వారు ససేమిరా అని.. 250 మాకొద్దు మేము రానని భీష్మించుకు కూర్చున్నారు. దీంతో కాలనీ ఇన్‌చార్జ్‌లు ఆ రూ.50 లు నష్టం ఎవరిస్తారంటూ వారు సైతం పార్టీ పెద్దలకు సమాచారం అందించి ప్రజలను తరలించలేమని తేల్చి చెప్పారు. తిరిగి రూ.300 ఇస్తామని తెలిపడంతో వివాదం సద్దుమణిగిందని సమాచారం.

గెలిపిస్తే అభివృద్ధి చేస్తా..



అన్నపురెడ్డిపల్లి: మాట్లాడుతున్న జారె ఆదినారాయణ

అన్నపురెడ్డిపల్లి: గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జారే ఆదినారాయణ ప్రజలకు హామీ ఇచ్చారు. ఆదివారం మండల వ్యాప్తంగా విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతనంగా ఏర్పడిన మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించలేదని విమర్శించారు. తనను గెలిపిస్తే మండల కేంద్రంలో వసతులు కల్పించడానికి కృషి చేస్తానన్నారు. పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ఆయన వివరించారు. తనను అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండలాధ్యక్షుడు వనమా గాంధీ, సర్పంచ్ బోడా పద్మ, కట్రం స్వామి, రమేష్, నాగేంద్రబాబు, దుబ్బాకుల రాము, మరకాల లక్ష్మారెడ్డి, సత్యనారాయణరెడ్డి, పర్సా వెంకటేశ్వర్లు, భీముడు పాల్గొన్నారు.

దమ్మపేట: అశ్వారావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జారే ఆదినారాయణ గెలుపును కాంక్షిస్తూ మండల కేంద్రంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఆదివారం దమ్మపేట గ్రామ పరిధిలోని అన్ని బూత్‌ల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇల్లు, ఉపాధి కల్పన, నాణ్యమైన విద్య, వైద్యం అందించబడతాయని తెలిపారు. అందరి మంచి కోరే జారేకు ఓటేసి అత్యధిక మెజార్టితో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో అత్తులూరి వెంకటరామారావు, పానుగంటి సత్యం, చిన్నశెట్టి యుగంధర్, పందేటి వెంకటేశ్వరరావు, పగడాల రాంబాబు, రొయ్యల కుమార్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ములకలపల్లి: అశ్వారావుపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జారె ఆదినారాయణను గెలిపించాలని పార్టీ నాయకులు కోరారు. మండలపరిధిలోని తాళ్లపాయ గ్రామంలో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మానిఫెస్టోను వివరిస్తూ.. హస్తం గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థించారు. మాజీ జెడ్పీటీసీ సభ్యుడు బత్తుల అంజి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాండ్ర ప్రభాకర్‌రావు, పేటేటి నర్సింహారావు, సర్పంచ్‌లు కారం సుధీర్, సున్నం సుధాకర్, ములకలపల్లి శనగపాటి అంజి, నాయకులు తిరుపతిరెడ్డి, శనగపాటి రవి, మేకల రాజేశ్. జహీర్, అవినాశ్, సురభి రాజేశ్, పాల్గొన్నారు.

ఆశీర్వదించండి..సేవకుడిగా పనిచేస్తా..



కరకగూడెం: విప్ రేగాకు స్వాగతం పలుకుతున్న మహిళలు



పినపాక: పోడు పట్టాదారులతో మాట్లాడుతున్న వట్టం రాంబాబు

కరకగూడెం: అభివృద్ధి చూసి ప్రజలు మరోసారి తనను ఆశీర్వదిస్తే సేవకుడిగా పనిచేస్తానని ప్రభుత్వ విప్, పినపాక బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు పేర్కొన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం ఆయన విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ మేనిఫెస్టోను ఓటర్లకు అందజేసి ఓట్లను అభ్యర్థించారు. అనంతరం మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిందన్నారు. గ్యారెంటీల పేరుతో వచ్చే నాయకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు కొమరం కాంతారావు, స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రేగా గెలుపును కాంక్షిస్తూ ప్రచారం

మణుగూరురూరల్: ఈ నెల 30న జరగబోయే సాధారణ ఎన్నికల్లో పినపాక నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావును గెలిపించాలని కోరుతూ.. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో, మణుగూరు మున్సిపాలిటీ వార్డుల్లో ఆదివారం ఆ పార్టీ కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ.. బీఆర్‌ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. కూనవరం గ్రామంలో జరిగిన ప్రచారంలో భాగంగా ముస్లీం మైనార్టీ మండల అధ్యక్షుడు ఎండీ.హబీబ్ మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు దంతలూరి రామరాజు, ఏనిక మునిష్, ఏనిక శంకర్, పాయం కృష్ణారావు, బురక నాగేంద్రబాబు, ఏనిక రాంబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

సింగరేణి రిటైర్డ్ కార్మికుల సమావేశం

మున్సిపాలిటీ పరిధిలోని భగత్‌సింగ్‌నగర్ ఏరియాలో బీఆర్‌ఎస్ కార్మిక సంఘాల నియోజకవర్గ అధ్యక్షుడు కత్తి రాము ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జరగబోయే ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటు వేసి పినపాక ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావును గెలిపించాలని కోరారు. సమావేశంలో నాయకులు ఎస్‌కె.మౌలానా, సింగరేణి రిటైర్డ్ కార్మిక సంఘాల నాయకులు గంగపురి నారాయణ, పాయం నరసింహారావు, స్థానికులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే పోడు భూములకు పట్టాలు

పినపాక: పోడు భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదే అని పార్టీ జిల్లా నాయకులు వట్టం రాంబాబు, పినపాక ఎంపీపీ గుమ్మడి గాంధీ అన్నారు. ఆదివారం పినపాక మండలంలో పోడుభూములకు పట్టాలు పొందిన రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వట్టం రాంబాబు మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో రేగా కాంతారావును గెలిపిస్తే పోడుభూములకు త్రీ ఫేస్ కరెంట్, మోటర్లు ఉచితంగా ఏర్పాటు చేస్తామన్నారు.